



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.


మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 263 | ఏప్రిల్ 11 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# కేసీఆర్ ఫోన్, పరుగులు పెట్టిన ఆఫీసర్లు.




ఒక్క ఫోన్‌తో అధికార యంత్రాంగం అలర్ట్!
రైతుల కన్నీరు తుడిచిన మాజీ సీఎం జోక్యం
కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటి విడుదల
ఫోన్ కాల్‌తో ఫీల్డ్‌లోకి దిగిన అధికారులు

పంటలను కాపాడిన తక్షణ నిర్ణయం
ఫామ్ హౌస్ నుంచే ప్రభావం చూపిన నేత
ఆదేశం వెంటనే అమలు చేసిన యంత్రాంగం
రైతుల కష్టాలకు చిటికెలో పరిష్కారం

**మన దునియా,సిద్దిపేట జిల్లా ములుగు కొట్యాల:ఏప్రిల్ 10**

ఆయన అధికారంలో లేకపోవచ్చు.. కానీ ఆయన మాటకు ఉన్న పవర్ మాత్రం తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. గులాబీ దళపతి, మాజీ సీఎం కేసీఆర్ ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు..పనులు పరుగులు పెడతాయని సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ సాక్షిగా తేలిపోయింది. "సారు ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు" అని విమర్శించే ప్రత్యర్థులకు, "ఆయన ఎక్కడున్నా శాసించగలరు" అని కేసీఆర్ తన స్టైల్‌లో సమాధానమిచ్చారు.సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొట్యాల, అల్లీనగర్, అడవి మజీద్, క్షీరసాగర్ వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల పంట పొలాలు నీరు లేక కళ్లముందే ఎండిపోతున్నాయి. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి, ఆలేరు కాలువలకు నీటిని వదులుతున్నా.. తమ గ్రామాల కాలువలకు మాత్రం నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో, విసిగిపోయిన రైతులు డీసీసీబీ మాజీ డైరెక్టర్ అంజిరెడ్డిని ఆశ్రయించారు.

**సీన్ లోకి ఎంట్రీ ఇచ్చిన 'ఎర్రవల్లి' బాస్!**

రైతుల కష్టాన్ని విన్న అంజిరెడ్డి నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కేసీఆర్‌ను కలిశారు. ఎండిపోతున్న పంటల ఫోటోలను


## మహిళల రాజకీయ సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం: రిజర్వేషన్ బిల్లుకు మోదీ పిలుపు

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 10**

భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుకు ప్రారంభ లెక్కలు మొదలైన నేపథ్యంలో, ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశాలకు హాజరై బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని ఆయన కోరారు. 2029 సాధారణ ఎన్నికల నుండి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లు దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని



## యూపీలో పడవ బోల్తా... 10 మంది మృతి... ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



మధురలోని యమునా నదిలో పడవ బోల్తా ప్రమాదంలో 10 మంది యాత్రికులు మృతి

14 మందిని కాపాడిన సహాయక బృందాలు

ప్రమాదంపై ప్రధాని, యూపీ సీఎం దిగ్భ్రాంతి

## ఏప్రిల్ 25న తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ?

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 10**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు ఏప్రిల్ 25 న ఉదయం 10 గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు మేడ్చల్ జిల్లా ముషీరాబాద్ లోని అధ్యాయ కన్వెన్షన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు

## "అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని.."

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం

ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు

**మన దునియా,ఎర్రవెల్లి:ఏప్రిల్ 10**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారితో ఎర్రవెల్లి నివాసంలో మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి..శుక్రవారం నాడు మర్యాదపూర్వక భేటీ అయ్యారు.. నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి, పుష్పగుచ్ఛాలందించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డా. కె. సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, జగిత్యాల



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ఏప్రిల్ 25న తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ?

(మొదటి పేజీ తరువాయి)

అదే రోజు పార్టీ పేరు జెండాను ప్రకటిస్తామన్నారు. బుధవారం సాయంత్రం నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ తో పాటు జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఆయన అనుచరులు వెయ్యి మంది ఆమె సమక్షంలో జాగృతిపార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇది కొత్త రక్తం, కొత్త రాజకీయాలతో ప్రజల ముందుకు కొత్త పార్టీని తీసుకొస్తున్నామ న్నారు. ఏప్రిల్ 25 తెలంగాణ భవిష్యత్తును మార్చే రోజు అవుతుందన్నారు. తెలంగాణ ప్రజల సమస్య లను అధికార పార్టీ, ప్రతిపక్షం పార్టీ రెండు పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. సామాన్యుల చేత సామాన్యుల కోసం సామాన్యులే ఉండే రాజకీయం చేస్తామన్నారు ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.

## “అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని..“

(మొదటి పేజీ తరువాయి)

మాజీ జడ్పీ చైర్ పర్సన్ దంపతులు వసంత సురేశ్, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతుల గురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. తెలంగాణ సాధకుడు రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి కలయిక సందర్భంగా భావోద్వేగ వాతావరణం నెలకొంది.కేసీఆర్ గారిని కలిసిన సందర్భంగా జీవన్ రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు.“తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు.. అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాల్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా..” అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యక్తం చేశారు. కాగా…జీవన్ రెడ్డి గారిని అనునయిస్తూ, వారిని అప్యాయంగా దగ్గరికి తీసుకున్న కేసీఆర్ గారు, వారిని హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకొని, శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు.కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్ రెడ్డి బృందాన్ని లంచ్ ఆతిథ్యానికి కేసీఆర్ ఆహ్వానించారు.

## మహిళల రాజకీయ సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం: రిజర్వేషన్ బిల్లుకు మోదీ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

పెంచే కీలక సంస్కరణగా భావిస్తున్నారు. భారతదేశ నాగరికతా స్ఫూర్తికి ఇది ఒక ధృవీకరణగా నిలుస్తుందని, దేశాభివృద్ధిలో మహిళల కీలక పాత్రను గుర్తించి వారి సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు.మహిళల ప్రతినిధిత్వాన్ని పెంచడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని, భావితరాల భవిష్యత్తుకు ఇది ఒక కీలక నిర్ణయమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈ బిల్లుపై ఆసక్తి నెలకొంది.

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్… పెరిగిన కరవు భత్యం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది.డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు.సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ‘మహాలక్ష్మి‘ పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.




## కేసీఆర్ ఫోన్, పరుగులు పెట్టిన ఆఫీసర్లు.

(మొదటి పేజీ తరువాయి)

చూసిన కేసీఆర్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు. “రైతు కంట కన్నీరు రాకూడదు.. పంటలు ఎండిపోతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? వెంటనే నీటిని విడుదల చేయండి“ అంటూ తనదైన శైలిలో సూచించారు.

**హుటాహుటిన పరుగులు పెట్టిన యంత్రాంగం!**

ఆశ్చర్యకరంగా.. కేసీఆర్ ఫోన్ చేసిన కాసేపటికే అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. అప్పటివరకు సవాలక్ష కారణాలు చెప్పిన అధికారులు, మాజీ సీఎం ఆదేశాలతో వెంటనే అలర్ట్ అయ్యారు. హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు. కాలువల్లో నీరు ఉరకలెత్తుతుంటే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.

**సోషల్ మీడియాలో వైరల్:**

ఈ ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అధికారంలో లేకపోయినా కేసీఆర్ ఒక ఫోన్ కాల్‌తో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. “సీఎం సీటులో ఉన్నా లేకున్నా.. కేసీఆర్ క్రేజ్ వేరు“ అంటూ ఆయన అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఫామ్ హౌస్ నుంచే పాలనను శాసించగల సత్తా ఆయనకు ఉందని ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. తమ పంటలను కాపాడిన కేసీఆర్‌కు ఆయా గ్రామాల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## యూపీలో పడవ బోల్తా… 10 మంది మృతి… ప్రధాని మోదీ దిగ్భ్రాంతి


ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వివరాల్లోకి వెళితే, పంజాబ్‌కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి.ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. స్థానిక యంత్రాంగం బాధితులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం!

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్సవానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోవడమే కాకుండా… పర్యాటక, పారిశ్రామిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేయగా, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.



## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు.. కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ డీజీపీ

తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# మూడవరోజు కొనసాగిన విద్యుత్ కార్మికుల నిర్వదిక సమ్మె నల్ల బ్యాడ్జిలతో







**మన దునియా, వాజేడు, ఏప్రిల్ :10**

సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ములుగు జిల్లా విద్యుత్ కార్మికుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిర్వధిక సమ్మె ములుగు జిల్లాలోని డి ఈ కార్యాలయం ముందు మూడవరోజు కొనసాగింది మూడో రోజు సమ్మెను సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారంభించి మాట్లాడారు ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ హామీ ప్రకారం వెంటనే పరిష్కరించాలని అన్నారు ఆర్టిజన్ కార్మికుల విద్యా అర్హతలను బట్టి వెంటనే కన్వర్ట్ చేయాలని డిమాండ్ చేశారు ఏపీఎస్ఐబి నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని అన్నారు ఆర్టిజన్ కార్మికులు ఆన్ మ్యాన్ కార్మికులు స్పాట్ బిల్డర్స్ ఎస్ పి ఎం పిసిరేట్ కార్మికులు విద్యుత్ సంస్థలు క్షేత్రస్థాయిలో కీలకంగా పని చేస్తున్నారని వీరికి ఎలాంటి గుర్తింపు లేదని అన్నారు అదేవిధంగా ఆన్ మెన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు విద్యుత్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా అధికారులను కలిసి అనేక వినతి పత్రం ఇవ్వడం ధర్నాలు చేయడం లాంటి చేసినప్పటికీ ఫలితం లేదని అన్నారు అంతిమంగా కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు విద్యుత్తు రంగంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ సుధీర్ రెడ్డి దేవేందర్ రెడ్డి సమ్మెకు మద్దతుగా మాట్లాడారు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎం.డి గఫుర్ పాషా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, విద్యుత్ జేఏసీ నాయకులు కందికొండ వెంకటేష్, వెంకట్, జజ్జరి సాయిబాబు జయరాజ్ ,సురేష్ రెడ్డి ,చిన్నల నరేష్ ,మధు, పూర్ణచందర్ ,అశోక్, మహేందర్ ,సురేందర్ ,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ముగిసిన మావోయిస్టు శకం

**డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 42 మంది భారీ లొంగుబాటు!**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 10**

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో కోలుకోలేని దెబ్బ తగిలింది. దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న సాయుధ పోరాటానికి తెరదించుతూ.. పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు భారీ సంఖ్యలో జనజీవన స్రవంతిలో చేరారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి ఎదుట శుక్రవారం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఈ లొంగుబాటులో అత్యంత ప్రధానమైన వ్యక్తి పీఎల్‌జీఏ బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు . బెటాలియన్ కమాండర్ దేవన్న ఇప్పటికే లొంగిపోవడంతో, కేశాలు నేతృత్వంలో కొనసాగుతున్న ఈ బృందం తాజాగా పోలీసులకు లొంగిపోయింది. వీరితో పాటు డివిజనల్ కమిటీ సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నారు.

ఆయుధాల అప్పగింత..

లొంగిపోయిన మావోయిస్టులు తమ వెంట తెచ్చిన సుమారు 40 అత్యాధునిక ఆయుధాలను (ఎకే-47, ఐఎన్ఎస్ఎఎస్, ఎస్ ఎల్ ఆర్ వంటివి) డీజీపీకి అప్పగించారు. లొంగిపోయిన 42 మందిలో 41 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఇటీవల భద్రతా బలగాల కూంబింగ్ తీవ్రతరం కావడంతో, తెలంగాణ సురక్షితమైన ప్రాంతంగా భావించి తెలంగాణ పోలీసులను ఆశ్రయించినట్లు మావోయిస్టులు తెలిపారు.

తెలంగాణ ఇక "మావోయిస్టు రహిత" రాష్ట్రం!



ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఒక చారిత్రాత్మక ప్రకటన చేశారు. "ఈ భారీ లొంగుబాటుతో తెలంగాణలో పీఎల్‌జీఏ బెటాలియన్ పూర్తిస్థాయిలో కనుమరుగైంది. ప్రస్తుతం రాష్ట్రంలో క్రియాశీలక మావోయిస్టు కేడర్ ఎవరూ లేరు. దీనితో తెలంగాణ ఇప్పుడు పూర్తిస్థాయిలో 'మావోయిస్టు రహిత' రాష్ట్రంగా అవతరించిందని గర్వంగా ప్రకటిస్తున్నాను." అని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ ఆర్థిక సాయం, పునరావాసం కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. అడవుల్లో ఇంకా మిగిలి ఉన్న వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చంద్రుపట్ల పాఠశాలను సందర్శించిన సర్పంచ్ సంధ్యారాణి





**మన దునియా, వాజేడు, ఏప్రిల్:10**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చంద్రు పట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి ఎంపీ యూపీఎస్ చంద్రపట్ల ప్రభుత్వ పాఠశాల సందర్శించడం జరిగినది పాఠశాల భవనాలకు పెయింటింగ్ వేసిన పనులను రిపేరు చేసిన హ్యాండ్ పంపు ( బోరింగ్) పరిశీలించడం జరిగింది గ్రామ సభలో హెచ్ఎం సార్ కరెంటు పోయిన తర్వాత పిల్లలకి మంచినీటి సమస్య ఏర్పడుతుందని చెప్పడం జరిగింది దానిని దృష్టిలో పెట్టుకొని శుక్రవారం రోజున పాఠశాలలోని పిల్లలకు మంచినీటి వాటర్ ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పడం జరిగింది మరియు వంట షెడ్డు శిధిలావస్థలు ఉన్నది అధికారులతో మాట్లాడి రిపేరు చెప్పిస్తామని హామీ ఇచ్చారు మరియు మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది అని పిల్లలని అడిగి తెలుసుకున్నారు స్కూల్లో పెయింట్ వర్క్ కంప్లీట్ అవడాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వంట వారితో మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని నాణ్యమైన ప్రమాణాలు పాటించాలని వారితో ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ ఉపాధ్యాయులు బిక్షపతి నజీమ్ బాబా మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## పోలీస్ శాఖలో 1.40 కోట్ల జీతాలు కుంభకోణం!

**పోలీసులే దగా చేస్తే**

**మన దునియా,కరీంనగర్ జిల్లా: ఏప్రిల్ 10**




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో దొంగలు పడ్డారు. ఏకంగా రూ"1.40 కోట్ల జీతం స్కాం జరిగినట్లు ఉన్నంత అధికారులు గుర్తించారు. మరణించిన సిబ్బంది పేర్లతో జీతాలు డ్రా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్న భారీ కుంభకో ణాన్ని అధికారులు వెలికితీశారు. సుమారు రూ. 1,40, 18,308/- మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ విచారణలో తేలింది. గతంలో పే-సెక్షన్‌లో పనిచేసిన ఒక పోలీసు ఉద్యోగి, మరణిం చిన ముగ్గురు కానిస్టేబుళ్ల ఐఎఫ్, ఎమ్ఐఎస్, ఎంప్లాయీ ఐడీలను దుర్వినియోగం చేసి ఇఫమిస్ పోర్టల్‌లో ఇతరుల పేర్లను చేర్చాడు. ప్రైవేట్ బ్యాంకుల్లో నకిలీ ఖాతాలు తెరిచి, తన వ్యక్తిగత మొబైల్ నంబర్ల ను అనుసంధానించడం ద్వారా 2022 నుండి 2026 వరకు ప్రభుత్వ జీతాల సొమ్మును అక్రమంగా పొందినట్లు వెల్లడైంది.అక్రమంగా పొందిన నిధుల తో వ్యక్తిగత రుణాలు తీసుకోవడంతో పాటు నగదును వ్యక్తిగత అవ సరాలకు వినియోగించి నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేర కు బాధ్యుడైన పోలీసు ఉద్యోగిపై కరీంనగర్ ×-టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆలం గౌష్, మాట్లాడుతూ..ఈ కుంభ కోణంలో మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా? అనే అంశంపై అంతర్గత విచారణ కొనసాగుతోంద ని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మని అయన తెలిపారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 3 వ మహాసభల కరపత్రం విడుదల



**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్: 10.**

ఏప్రిల్ 23, 24, 25, 2026 కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలకు పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కామ్రేడ్ కొండగుర్ల లింగన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తెలిపారు. దండేపల్లి మండల రైతు సంఘం మండల కమిటీ సమావేశం తల్లాపేట గ్రామంలో నిర్వహించనై నది.రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి, రైతాంగ సమస్యలైన గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం, బోనస్, రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలపై నిరంతరం రైతు సంఘం పోరాడుతుంది. కావున భవిష్యత్ కార్మిక, కర్షక ప్రజా పోరాటాలకు మద్దతుగా ఈ మహాసభల జయ ప్రధానికి ప్రముఖులు, మేధావులు,రైతు శ్రేయోభిలాషులు, మద్దత్ గా భాగస్వాములు కావాలని కోరినారు.ఈ కార్యక్రమశీలో మొడతే వెంకటేష్,రైతు సంఘము మండల కార్యదర్శి, ఎర్రోజుల శ్రీను సహాయ కార్యదర్శి, బొమ్మిడి రాజన్న మండల ఉపాధ్యక్షులు, మరియు మండల కమిటీ సభ్యులు బండారి సురేష్,మద్దికుంట లక్ష్మణ్, ముడిత మహేందర్లు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన సహకార సంఘాల బృందం

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఏప్రిల్ 10**

పెద్దపల్లిజిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామశివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.3 .20కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా సహకార సంఘాల కార్యదర్శుల బృందం పరిశీలించింది. సోలార్ ప్లాంట్ లో మరో రెండు వారాల్లో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్,బృందానికి వివరించారు.ఈ పవర్ ప్లాంట్ లో రోజు కు 5000 యూనిట్ల విద్యు త్ ఉత్పత్తి జరుగనుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవి, మార్కెటింగ్ అధికారి సైదులు, శంషాబాద్ సహ కార సంఘం కార్యదర్శి అర్జున్, ఉప్పరగూడ కార్యదర్శి గణేష్,మంథని సహకార సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, సంగినవేని నరేష్, తదితరులు పాల్గొన్నారు .



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన ప్రజాప్రతినిధులు

**నాగపల్లిలో తాడిచర్ల గ్రామ కార్యదర్శి తల్లికి తుది వీడ్కోలు**

**అండగా నిలిచిన తాడిచర్ల పాలకవర్గం**

**మన దునియా,మంథని,ఏప్రిల్ 10:**



పదవిలో ఉన్నా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే నిజమైన రాజకీయం అని తాడిచర్ల గ్రామ ప్రజాప్రతినిధులు నిరూపించారు. నాగపల్లి గ్రామంలో జరిగిన ఓ అంత్యక్రియల్లో తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజుస్వయంగా పాడె మోసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే:**

మంథని మండలం నాగపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున్ రెడ్డి ప్రస్తుతం తాడిచర్ల గ్రామంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తల్లి అనారోగ్యంతో మరణించడంతో, నాగపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. తమ గ్రామంలో సేవలు అందిస్తున్న వ్యక్తి కుటుంబంలో జరిగిన విషాదాన్ని తెలుసుకున్న సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు వెంటనే అక్కడికి చేరుకున్నారు.

**పాడె మోసి నివాళులు:**

బాధాతప్త హృదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అంతటితో ఆగకుండా, అంతిమయాత్రలో స్వయంగా పాల్గొని పాడె మోసి నివాళులు అర్పించారు. గ్రామ కార్యదర్శి ఇంట్లో జరిగిన విషాదంలో భాగస్వాములై, పాడె మోయడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే తమ బాధ్యతని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ అంత్యక్రియల్లో వార్డు సభ్యులు కామ బాపు, మేనం రాకేష్ ఇందారపు శ్యామల శ్యామ్ కుమార్ , తాడిచర్ల గ్రామపంచాయతీ సిబ్బంది , నాగపల్లి, తాడిచర్ల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఉచిత ఆయుష్ వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**మన దునియా,పెద్దపల్లి,ఏప్రిల్ 10:**

ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుర్వేద, హోమియో, యునాని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిల్లా ఆయుష్ ఆస్పత్రిలో రోజు100నుండి 120 మంది బయటి రోగులు వైద్య సేవలు వినియోగించుకుంటున్నారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు , వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని జిల్లా ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకంటే ముందు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకరకాల యునాని, ఆయుర్వేదిక్, హోమియోపతి మెగా వైద్య శిబిర మందుల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీధర్, ఆయుష్ వైద్యులు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో హీరో సాయి ధరమ్ తేజ్ సందడి

**ఘన స్వాగతం పలికిన కొండ దేవయ్య**

**మన దునియా,వేములవాడ, ఏప్రిల్ 10:**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ భీమేశ్వర స్వామివారి దర్శనార్థం శుక్రవారం మెగా సినీ హీరో సాయి ధరమ్ తేజ్ విచ్చేశారు. ఆలయ దర్శనానికి ముందు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆయనకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం సాయి ధరమ్ తేజ్‌తో అభిమానులు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు అబ్దుల్ మన్నాన్, మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు అరుణ తేజ చారి, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పెద్ద బ్లాక్ మెయిలర్

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**హరీష్ రావు కు అబద్ధాల అవార్డు ఇవ్వచ్చు**

**కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట దోచుకున్నారు**

**80 వేల పుస్తకాలు చదివింది పచ్చి అబద్ధాల కోసమే**

**వీళ్ళ మోసాలను గమనించినందునే ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారు**

**అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం**

**మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మీడియా సమావేశం**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 10**




తెలంగాణలో హరీష్ రావు పెద్ద బ్లాక్ మెయిలర్ గా మారాడనీ అబద్దాల అవార్డును మాజీ మంత్రి హరీష్ రావుకు ఇవ్వచ్చని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోనీ సిఎల్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై మాజీ మంత్రి టి. హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 80 శాతం పనులు పూర్తయ్యాయి" అన్న హరీష్ రావు వ్యాఖ్యలు ప్రజలను మోసం చేయడమేనని ఆయన ధ్వజమెత్తారు. పథకం పనులు 80 శాతం పూర్తయ్యాయని చెప్పడం పచ్చి అబద్ధమని, వాస్తవానికి 80 శాతం పనులు పూర్తికాలేదని స్పష్టం చేశారు. పనులు పూర్తికాకపోయినా, నిధులు మాత్రం 80 శాతం దోచుకున్నారనే అనుమానాలు ప్రజల్లో బలంగా ఉన్నాయి" అని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. హరీష్ రావు నిరాధార ఆరోపణలు, అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించిన శంకర్, "సిగ్గు, శరం లేకుండా మాట్లాడటం ఆయనకు అలవాటైపోయింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలపై అవార్డులు ఇస్తే ప్రపంచ స్థాయి అవార్డు హరీష్ రావుకే వస్తుంది" అని ఎద్దేవా చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు చేస్తున్న విమర్శలను కూడా ఆయన ఖండించారు. ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచారు. రాబోయే పదేళ్లు కాంగ్రెస్ అధికారంలోనే ఉంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. 80 వేల పుస్తకాలు చదివానని చెప్పుకునే వ్యక్తి , ఆ పుస్తకాలన్నీ అబద్ధా చెప్పేందుకేనంటూ అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు. ప్రజల అభివృద్ధి కంటే రాజకీయ లాభాల కోసం తప్పుడు ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. పాలమూరురంగారెడ్డి పథకం వంటి కీలక ప్రాజెక్టులపై వాస్తవాలను దాచిపెట్టి ప్రచారం చేయడం ప్రజలను మోసం చేయడమేనని, దీనిపై ప్రజలు సరైన సమాధానం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలెక్టర్ ప్రతిమా సింగ్






**క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలి తథ్యం**

**పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.,**

**మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యం**

**ఘనంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా యోగా కార్యక్రమం**

**ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) దినోత్సవ కార్యక్రమం**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**


**మన దునియా,మెదక్:ఏప్రిల్ 10**

తెలంగాణ పవర్ మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా. యో గా కార్యక్రమం ,ప్రపంచ హోమియోపతి ( ఆయుష్ డే ) కు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ శివ దయాల్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, డీఎస్పీ ప్రసన్నకుమార్ , జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి వశిష్ట యోగా కేంద్రం ప్రసిద్ధ యోగా గురువులు ఆకుల రవి, పతంజలి యోగ గురువు మనోరంజని, తో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గురువు ఆకుల రవి అధికారులతో ఆసనాలు చేయించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు పోలీస్ యంత్రాంగం ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు..పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కొత్త డీజీపీగా సి.వి. ఆనంద్.. త్వరలోనే అధికారిక ఉత్తర్వులు!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 10**

తెలంగాణ కొత్త డీజీపీగా సి.వి. ఆనంద్.. త్వరలోనే అధికారిక ఉత్తర్వులు! తెలంగాణ రాష్ట్రానికి కొత్త పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రస్తుతం ఇన్‌చార్జ్ డీజీపీగా ఉన్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనుండటంతో, 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తదుపరి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఖూాజ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారుల ప్యానెల్‌లో సి.వి. ఆనంద్, వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. సీనియారిటీ, రాష్ట్రంలో సుదీర్ఘ అనుభవం దృష్ట్యా



సి.వి. ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ నెల 14వ తేదీ తర్వాత అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా విద్యార్థులకు "గ్రాడ్యుయేషన్ సెర్మని"

**మన దునియా,కరీంనగర్:ఏప్రిల్ 10**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల సమగ్రంగా అవగాహన కల్పించాలని మరియు విశ్లేషణాత్మకంగా బోధించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వహించినటువంటి "గ్రాడ్యుయేషన్ సెర్మని" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదుపరి తరగతికి వెళ్లేటప్పుడు జరుపుకునే ఒక వేడుక అని వారు చెప్పారు. సర్టిఫికెట్ల ప్రధానం, నృత్య ప్రదర్శనను, తదితర సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు వన్నెతెచ్చారు. పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడానికి చదువును ఆనందంగా మార్చడానికి విద్యార్థులకు చిన్ననాటి నుండే సృజనాత్మకతతో పాటు విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని మరియు విషయ పరిజ్ఞానం తెలుసుకోవడానికి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. . పాఠశాల పట్ల ఆసక్తిని పెంచడానికి, చదువును ఆనందంగా మార్చడానికి పిల్లల అభ్యాసాన్ని మరియు అభివృద్ధిని గుర్తించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి ప్రణాళికలను రూపొందించడం జరిగిందని మరియు ఆ ప్రణాళిక ద్వారా విద్యార్థులకు వివిధ విషయాల పట్ల సంపూర్ణమైనటువంటి అవగాహన వస్తుందని వారు చెప్పారు. ఈ విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి చాలా గొప్పగా ఈ వేడుకను నిర్వహించడం



జరుగుతుందని మరియు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని వారు చెప్పారు. ఆరంభం నడి నుండి వస్తున్నటువంటి సాంప్రదాయం మరింత ఉత్సాహంగా కొనసాగించడం గొప్ప అనుభూతిని ఇస్తున్నదని వారు అభిప్రాయపడ్డారుప్రత్యేకంగా గొప్ప అనుభూతిని సృష్టిస్తున్నామని వారు చెప్పారు. విద్యార్థులకు పై తరగతి కి వెళ్ళేటప్పుడు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మరియు ఆసక్తిని రెట్టింపు చేసుకుంటారని వారు అభిప్రాయపడ్డారు. వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరియు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్‌పై హైకోర్టు సీరియస్: జూన్ 10లోపు చెల్లింపులు పూర్తి చేయాలి

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 10**

హైదరాబాద్: రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ఆర్థిక శాఖపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "వాళ్ల డబ్బులు వాళ్లకే ఇవ్వడానికి ఎందుకింత ఆలస్యం?" అని కోర్టు ప్రశ్నించింది. రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ దాఖలు చేసిన 754 పిటిషన్లపై హైకోర్టు విచారణ జరిపింది. ఒక్కో పిటిషన్‌లో ఒకటి నుండి పది మంది వరకు పిటిషనర్లు ఉన్నారని కోర్టు గుర్తించింది. ఈ నేపథ్యంలో, ప్రతి పిటిషన్‌లో ఎంత మందికి బెనిఫిట్స్ చెల్లించారో వివరాలతో కూడిన పూర్తి నివేదిక సమర్పించాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. రిటైర్డ్ ఉద్యోగులు చాలా సున్నితమైన వర్గమని, వారి జీవితాలతో చెలగాటం ఆడకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారికి రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించాలని హెచ్చరించింది. ఈ కేసును జూన్ 10వ తేదీకి వాయిదా వేస్తూ, ఆలోపు అన్ని బెనిఫిట్స్ చెల్లింపులు పూర్తిచేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి



విచారణకు వచ్చే సమయానికి "ఒక్క రిటైర్డ్ ఉద్యోగి కూడా బెనిఫిట్స్ రాలేదని చెప్పకూడదు" అని హైకోర్టు కఠినంగా వ్యాఖ్యానించింది.

# ఎల్లుండి ఇంటర్ ఫలితాలు.. ఇలా చెక్ చేసుకోండి..!

**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 10**

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న (ఆదివారం) ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లయిన tgbie.cgg.gov.in లేదా results.cgg.gov.in లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గత కొన్నేళ్లుగా ఫలితాల ప్రక్రియను బోర్డు మరింత వేగవంతం చేస్తోంది. పేపర్ వాల్యుయేషన్ ముగిసిన వెంటనే సాంకేతిక పరమైన మార్కుల క్రోడీకరణ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయడంతో, నిర్ణీత గడువు కంటే ముందే ఫలితాలు వెలువడనున్నాయి. ముఖ్యంగా ఆదివారం ఫలితాలు విడుదల చేయడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు సెలవు దినం రోజున ఒత్తిడి లేకుండా ఫలితాలు చూసుకునే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ రిజల్ట్స్ ఆధారంగానే విద్యార్థులు ఎంసెట్, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలతో పాటు ఉన్నత చదువులకు సిద్ధం కానున్నారు. ఫలితాల అనంతరం మార్కులతో సంతృప్తి చెందని విద్యార్థుల కోసం రీ-కౌంటింగ్ , రీ-వెరిఫికేషన్ ప్రక్రియలు కూడా అందుబాటులో ఉంటాయి. అపజయానికి లోనైన విద్యార్థుల కోసం త్వరలోనే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను కూడా బోర్డు ప్రకటించనుంది

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘ కార్యదర్శిగా చిత్రం అశోక్ నియామకం:

సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా పెనుపహాడు మండలం ధూపహాడ్ గ్రామానికి చెందిన చిత్రం అశోక్ నియామక పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాచం సత్యనారాయణ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఎల్బీనగర్ కన్వీనర్ బీరెల్లి వెంకటరెడ్డి, మధు పాల్గొన్నారు.



## ప్రేమోన్మాది కిరాతకం: విద్యార్థిని కీర్తనను గొంతుకోసి హత్య చేసిన యువకుడు న్యాయం చేయాలంటూ ఖాజీపేటలో రాస్తారోకో



**మన దునియా,కడప జిల్లా:ఏప్రిల్ 10**

కడప జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమోన్మాదిగా మారిన ఓ యువకుడు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని కీర్తన (16)ను గొంతుకోసి అత్యంత కిరాతకంగా హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసుల వివరాల ప్రకారం, ఖాజీపేట మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న కీర్తనపై అదే ప్రాంతానికి చెందిన ఆవుల వెంకటేష్ (19) దాడి చేసి గొంతు కోసి హత్య చేసినట్లు తెలిసింది. ఈ ఘటన అత్యంత దారుణంగా జరిగిందని, నిందితుడు ముందస్తు ప్రణాళికతోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మృతురాలి బంధువులు, గ్రామస్తులు ఖాజీపేటలో రాస్తారోకో నిర్వహించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఉరిశిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు. ఘటన స్థలానికి భారీగా పోలీసులు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఇక మృతురాలి సోదరుడు తీవ్ర భావోద్వేగంతో మాట్లాడుతూ, "డిప్యూటీ సీఎం పవన్ గారూ.. దీనిపై వెంటనే స్పందించాలి. మా చెల్లెలుకు న్యాయం చేయాలి. నిందితుడికి తగిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉద్యోగం చేసే మహిళల కోసం అంతర్గత ఫిర్యాదుల కమిటీని



**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 10**

ఉద్యోగం చేసే మహిళల కోసం అంతర్గత ఫిర్యాదుల కమిటీనితెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం అమలులో భాగంగా సచివాలయ సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ని ఏర్పాటు చేసింది. ఏప్రిల్ 9న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల జారీ చేశారు. దీంతో జీఏడీలో పనిచేసే మహిళా ఉద్యోగుల లైంగిక వేధింపుల ఫిర్యాదులను ఈ కమిటీ స్వీకరించి, విచారణ జరిపి, బాధ్యులపై చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

## చిట్ ఫండ్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుని అరెస్ట్: మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.




**మన దునియా,మహబూబాబాద్: ఏప్రిల్ 10**


చీట్టిల పేరుతో ప్రజలను మోసం చేసి డబ్బులు అక్రమంగా వసూలు చేసిన నిందితుడిని మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళితే నిందితుడు అజ్మీరా మంగీలాల్, నా/శీ హరిసింగ్, =/శీ హరికిషన్ మిల్ రోడ్, మహబూబాబాద్ అనే వ్యక్తి తన భార్యతో కలిసి 2017 సం,, నుండి ఓం శ్రీమన్నారాయణ చిట్ ఫండ్ ప్రై,,లి అనే పేరుతో చీట్టిల వ్యాపారం చేస్తూ ప్రజలను ఆకర్షించి, అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పలువురి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి ఎత్తుకున్న చిట్టీ డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్టు బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు నిందుతునిపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, మోసం చేసినట్లు ఒప్పుకొనగా, నిందితుడి వద్ద నుండి సంబంధిత పత్రాలు మరియు రిజిస్టర్లు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. మరియు ప్రజలు ఇలాంటి చీట్టిలలో పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి కోరారు.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా నిందితుల అరెస్ట్

- నలుగురు నిందితులను పట్టుకున్న రామగుండం పోలీసులు 20 కిలోల గంజాయి స్వాధీనం
- 3 సెల్ ఫోన్‌లు స్వాధీనం




**మన దునియా,రామగుండం: ఏప్రిల్ 10**

పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపెల్లి డిసిపి గోదావరిఖని ఏసీపీ రమేష్ తో కలిసి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి అంతర్రాష్ట్ర గంజాయి రవాణా నిందితుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈ రోజు రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ నగర్ వద్ద రామగుండం ఎస్ ఐ సంధ్య రాణి సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా రామగుండం రైల్వే స్టేషన్ నుండి అనుమానాస్పదంగా బ్యాగులతో కనిపించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి వివరాలు అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా బ్యాగ్ లలోని 20కిలోల డ్రై గంజాయి గుర్తించడం జరిగింది వెంటనే వారిని అదుపులోకి తీసుకోని అనంతరం అతన్ని విచారించగ ఒరిస్సా రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర కొనుగోలు చేసినాము అని వారి పేర్లు విపిన్ కుమార్, దీపక్, వికాస్ కుమార్, మైనర్ అని తెలిపి వారి వద్ద కూడా గంజాయి ఉన్నదని తెలపగ అందరి వద్ద నుండి 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో అమ్ముతామని తెలపడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని డీసీపీ తెలిపారు.

1. మైనర్
2. విపిన్ కుమార్, తండ్రి: కమలేష్ కుమార్, వయస్సు: 25 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య, ఫాఫుండ్, ఉత్తర ప్రదేశ్ –
3. దీపక్, తండ్రి: మహేంద్ర సింగ్, వయస్సు: 25 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య
4. వికాస్ కుమార్, తండ్రి: కైలాస్, వయస్సు: 20 సంవత్సరాలు, నివాసం: కరాహి, ఔరయ్య, ఫాఫుండ్, ఉత్తర ప్రదేశ్ –

వివరాల్లోకి వెళితే...

ఉత్తర ప్రదేశ్ ని కి చెందిన విపిన్ కుమార్, దీపక్, వికాస్ కుమార్, మైనర్ బాలుడు కూలి పని చేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్నారు. ఒరిస్సా రైల్వే స్టేషన్లో గుర్తుతెలియని వ్యక్తి దగ్గర వద్ద గంజాయి కొనుగోలు చేసి కేరళ ఎక్స్ప్రెస్ లో ఫరీదాబాద్ కి వెళుతున్న సమయం లో రైల్వే పోలీస్ వారు ట్రైన్ లో తనిఖీ లు నిర్వహిస్తున్నారని దొరికిపోతామని భయంతో రామగుండం రైల్వేస్టేషన్లో దిగి అక్బర్ నగర్ బోర్డు ప్రాంతం లో తిరుగుతుండగా అదే సమయంలో రామగుండం ఎస్ఐ సంధ్యారాణి అక్బర్ నగర్ బోర్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా నలుగురు వ్యక్తులు బ్యాగులతో కనిపించడంతో వారిని ఆపి వివరాలు అడగగా సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిని తనిఖీలు చేయగా వారి బ్యాగులలో గంజాయి ప్యాకెట్లు లభించడం జరిగింది. వెంటనే వారిని అదుపులకు తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించి విచారించి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డీసీపీ తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ...గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. గంజాయి వినియోగం ఆరోగ్యానికి హానికరమేకాకుండా కుటుంబాల్ని, సమాజాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంటూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్



పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

# పంత్ భాయ్ చెప్పాడు.. నేను కొట్టాను: లక్నో హీరో ముకుల్ చౌదరి




భారత క్రికెట్‌లో ప్రతిభకు కొదవ లేదు. కానీ సరైన అవకాశం, మార్గదర్శకత్వం లభించినప్పుడే యువ ఆటగాళ్లు సంచలనాలు సృష్టిస్తారు. లక్నో సూపర్‌జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) యువ బ్యాటర్ ముకుల్ చౌదరి విషయంలో ఇదే జరిగింది. గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో 22 ఏళ్ల ముకుల్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో తన జట్టుకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు. 182 పరుగుల లక్ష్య ఛేదనలో లక్నో కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజులోకి వచ్చిన ముకుల్, కేకేఆర్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. అవేశ్ ఖాన్‌తో కలిసి 54 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇందులో విశేషమేమిటంటే, అవేశ్ ఖాన్ కేవలం ఒక పరుగు మాత్రమే చేయగా, మిగిలిన 52 పరుగులు ముకుల్ బాదడం విశేషం. చివరి బంతికి బౌండరీ కొట్టి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మ్యాచ్ అనంతరం ముకుల్ మాట్లాడుతూ తన ప్రదర్శన వెనుక కెప్టెన్ రిషబ్ పంత్ ఇచ్చిన సలహా ఉందని వెల్లడించాడు. "గతంలో మ్యాచ్‌లను ముగించడానికి చాలా తొందరపడేవాడిని. కానీ ఇప్పుడు ప్రశాంతంగా ఉండటంపై దృష్టి పెట్టాను. ఆటను చివరి వరకు తీసుకెళ్తే గెలిపించగలనని నమ్ముతున్నా" అని తెలిపాడు. "గత మ్యాచ్‌లో సరిగా టైమింగ్ చేయలేకపోయాను. దాంతో రిషబ్ భాయ్‌తో మాట్లాడాను. 'నువ్వు అతిగా ఆలోచిస్తున్నావు. నీ పనిపై దృష్టి పెట్టు. బంతిని చూసి ఆడు. నీపై నాకు నమ్మకం ఉంది. నీపై నీకు కూడా నమ్మకం ఉండాలి' అని చెప్పాడు. ఆ మాటలు నాలో ఆత్మవిశ్వాసం నింపాయి" అని ముకుల్ వివరించాడు. పంత్ ఇచ్చిన భరోసాతోనే ఎలాంటి ఒత్తిడి లేకుండా తన సహజమైన ఆట ఆడి జట్టును గెలిపించగలిగానని ముకుల్ పేర్కొన్నాడు.

# తగ్గిన వర్షం... ఎట్టకేలకు ప్రారంభమైన రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీ మ్యాచ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) మధ్య మ్యాచ్ ఎట్టకేలకు ప్రారంభమైంది. శుక్రవారం గువహటిలోని బరస్పరా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడాడు. "మేము ముందుగా బౌలింగ్ చేయబోతున్నాం. ఈ పిచ్ పొడిగా ఉంటుందని భావించాం, కానీ వర్షం పడటంతో కొంత తేమ ఉండే అవకాశం ఉంది. ఈ తేమను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నాం" అని తెలిపాడు. టోర్నీకి ముందు వేసుకున్న ప్రణాళికల ప్రకారం తమ జట్టు వ్యూహాత్మకంగా ఆడుతోందని, ఓపెనర్లు మంచి ఫామ్‌లో ఉన్నంత వరకు తనకు వ్యక్తిగతంగా తక్కువ పని ఉన్నా సంతోషమేనని పరాగ్ వ్యాఖ్యానించాడు. ఈ మ్యాచ్ కోసం తుషార్ దేశ్‌పాండే స్థానంలో బ్రిజేష్ శర్మను జట్టులోకి తీసుకున్నట్లు చెప్పాడు. మరోవైపు ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ మాట్లాడుతూ, అభిమానుల మద్దతు తమకు ఇది హోమ్ గ్రౌండ్ అనే భావన కలిగిస్తోందని అన్నాడు. "ఇది మాకు తొలి ఎవే గేమ్. మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీరంతా ఇది మా సొంత మైదానం అనే ఫీలింగ్ కలిగిస్తున్నారు" అని పేర్కొన్నాడు. జాకబ్ డఫీ స్థానంలో అనుభవజ్ఞుడైన జోష్ హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ధృవీకరించాడు. "డఫీ గత రెండు మ్యాచ్‌లలో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ, జోష్ అనుభవజ్ఞుడైన ఆటగాడు. అతని రాక జట్టుకు మరింత బలాన్నిస్తుంది" అని పాటిదార్ వివరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, జోష్ హేజిల్‌వుడ్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్: జాకబ్ బెథెల్, రసిఖ్ సలామ్, సుయాష్ శర్మ, వెంకటేశ్ అయ్యర్, కనిష్క్ చౌహాన్.

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), షిమ్రాన్ హెట్‌మైర్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, బ్రిజేష్ శర్మ.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్: శుభమ్ దూబే, లువాన్-డ్రే ప్రిటోరియస్, తుషార్ దేశ్‌పాండే, రవి సింగ్, వైభవ్ సూర్యవంశీ.




# నీవు నా కొడుకు కెరీర్ ముగించేశావు: క్రిస్ బ్రాడ్ ఆవేదన.. యువీ రియాక్షన్!



2007 టీ20 ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ ఒకే ఓవర్లో ఆరు సిక్సర్ల విధ్వంసం క్రికెట్ చరిత్రలో ఒక అద్భుతం. అయితే ఆ ఘటన తర్వాత మైదానం వెలుపల జరిగిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను యువీ ఇటీవల 'ది ఓవర్ లాప్' షోలో పంచుకున్నాడు. ఆ సిక్సర్ల వర్షం స్టువర్ట్ బ్రాడ్ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపిందో, అతని తండ్రి క్రిస్ బ్రాడ్ ఎలా స్పందించారో యువీ వివరించాడు. ఆ మ్యాచ్‌కు రిఫరీగా ఉన్న స్టువర్ట్ బ్రాడ్ తండ్రి క్రిస్ బ్రాడ్ మ్యాచ్ ముగిశాక యువరాజ్ వద్దకు వచ్చి, "నువ్వు దాదాపు నా కొడుకు కెరీర్‌ను ముగించేశావు" అని అన్నారట. ఒక తండ్రిగా తన కొడుకు పడుతున్న బాధను ఆయన అలా వ్యక్తం చేశారు. దానికి యువీ స్పందిస్తూ.. "సర్, గతంలో నా బౌలింగ్‌లో కూడా ఐదు సిక్సర్లు పడ్డాయి, ఆ బాధ నాకు తెలుసు" అని ఆయనను ఓదార్చే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత క్రిస్ బ్రాడ్ కోరిక మేరకు ఒక జెర్సీపై యువీ సంతకం చేస్తూ.. "నువ్వు భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్‌గా ఎదుగుతావని ఆశిస్తున్నాను" అని రాసిచ్చాడు. అయితే, ఆ జెర్సీని స్టువర్ట్ బ్రాడ్ కోపంతో డస్ట్‌బిన్‌లో పడేశాడని యువీకి ఇటీవల తెలిసింది. "అంతటి అవమానం జరిగినప్పుడు ఆ కోపం రావడం సహజమే, అది తప్పు కాదు" అని యువీ చాలా పరిణతితో స్పందించాడు. ఆ ఎదురుదెబ్బతో కుంగిపోకుండా బ్రాడ్ 600 పైగా టెస్ట్ వికెట్లు తీసి లెజెండరీ బౌలర్‌గా ఎదగడం గొప్ప విషయమని యువీ కొనియాడాడు.

# పటీదార్ దూకుడు... రాణించిన కోహ్లీ, అయ్యర్, షెపర్డ్... ఆర్సీబీ భారీ స్కోరు

ఐపీఎల్ 2026లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ, కెప్టెన్ రజత్ పటీదార్ (63) అద్భుత హాఫ్ సెంచరీకి తోడు చివర్లో బ్యాటర్లు మెరవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. దీంతో రాజస్థాన్ రాయల్స్ ముందు 202 పరుగుల కఠిన లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆరంభంలోనే వికెట్ కోల్పోయినా, విరాట్ కోహ్లీ (32) ఎదురుదాడికి దిగాడు. కేవలం 16 బంతుల్లో 7 ఫోర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి దేవదత్ పడిక్కల్ (14) జత కలవడంతో పవర్‌ప్లే ముగిసేసరికి ఆర్సీబీ 61 పరుగులు చేసింది. అయితే, పవర్‌ప్లే తర్వాత రాజస్థాన్ బౌలర్లు పుంజుకున్నారు. స్పిన్నర్ రవి బిష్ణోయ్ ఒకే ఓవర్లో దూకుడుగా ఆడుతున్న కోహ్లీతో పాటు కృనాల్ పాండ్యా (1)ను ఔట్ చేసి ఆర్సీబీని దెబ్బతీశాడు. ఆ తర్వాత జితేశ్ శర్మ (5), టిమ్ డేవిడ్ (13) కూడా త్వరగా పెవిలియన్ చేరడంతో బెంగళూరు 94 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ రజత్ పటీదార్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరోవైపు సంయమనంతో ఆడుతూనే వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. 40 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 63 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. చివర్లో వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఆర్సీబీ స్కోరు 200 పరుగుల మార్కును దాటింది. రొమారియో షెపర్డ్ 11 బంతుల్లో 22 పరుగులు చేశాడు. రాజస్థాన్ బౌలర్లలో రవి బిష్ణోయ్, జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ తలో రెండు వికెట్లు పడగొట్టారు.



మన దునియా
RNI Number
TTTTT/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం




## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' చరిత్ర... హిందీలోనే రూ.1000 కోట్లు కొల్లగొట్టిన తొలి చిత్రం!

బాలీవుడ్ చిత్ర పరిశ్రమ సరికొత్త చరిత్ర సృష్టించింది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.1,000 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా నిలిచి ఆల్ టైమ్ రికార్డు నెలకొల్పింది.ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్, విడుదలైన 21 రోజుల్లోనే రూ.1,041 కోట్ల నికర వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.1,665 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటి దూసుకుపోతోంది. గతంలో 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి పాన్-ఇండియా చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించాయి. కానీ, ఒకే భాషలో, అదీ కేవలం హిందీలోనే వెయ్యి కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడం 'ధురంధర్ 2'కే సాధ్యమైంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్టయిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రంపై ముందు నుంచే భారీ అంచనాలున్నాయి. కథలోని పట్టు, ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాయి. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటన కనబరచగా, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి స్టార్ల నటన సినిమా స్థాయిని మరింత పెంచింది. దీంతో బాలీవుడ్‌లో ఈ చిత్రం ఓ చారిత్రక మైలురాయిగా నిలిచిపోయింది.

## దళపతి విజయ్ చివరి సినిమాకు షాక్.. 'జన నాయగన్' సీన్స్ లీక్!

దళపతి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'కు భారీ షాక్ తగిలింది. ఈ సినిమాకు సంబంధించిన 5 నిమిషాల నిడివి గల ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయింది. టైటిల్ క్రెడిట్స్, విజయ్ ఇంట్రడక్షన్ సీన్‌తో కూడిన ఈ వీడియో వేగంగా వ్యాపిస్తుండటంతో చిత్రబృందం, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఈ వీడియో లీక్ కావడం వెనుక కుట్ర కోణం ఉందని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. దీన్ని ఎవరూ షేర్ చేయవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎడిట్ టేబుల్ నుంచే ఈ వీడియో బయటకు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంటనే రంగంలోకి దిగి, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి లీకైన వీడియోలను తొలగించే చర్యలు ప్రారంభించింది.వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9నే విడుదల కావాల్సి ఉండగా, కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC) అభ్యంతరం తెలపడంతో వాయిదా పడింది. నెల రోజుల న్యాయపోరాటం తర్వాత, మేకర్స్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపారు. విజయ్ 'తమిళగ వెట్రి కళగం' (TVK) పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాకే ఈ చిత్రానికి సెన్సార్ క్లియరెన్స్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది.రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ మీనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.





## 'ఐరన్ లెగ్' విమర్శలపై కృతి శెట్టి ఆవేదన.. నయనతార అండగా నిలిచారన్న యంగ్ బ్యూటీ

టాలీవుడ్‌లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న యంగ్ హీరోయిన్ కృతి శెట్టి, తనపై వస్తున్న 'ఐరన్ లెగ్' విమర్శలపై తాజాగా స్పందించారు. ఒక సినిమా విజయం కేవలం నటీనటుల చేతుల్లో పూర్తిగా ఉండదని, అలాంటి సమయంలో తనను లక్ష్యంగా చేసుకుని ఈ విధంగా ముద్ర వేయడం తీవ్రంగా బాధిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సినిమాకు తాను వంద శాతం కష్టపడతానని, పాత్రకు న్యాయం చేసేందుకు ఎక్కడా రాజీ పడనని కృతి స్పష్టం చేశారు.సినిమా ఫలితం అనేది కథ, దర్శకత్వం, సాంకేతిక అంశాలు వంటి అనేక విషయాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కేవలం తనను బాధ్యురాలిని చేస్తూ విమర్శించడం సరైంది కాదని, కొన్నిసార్లు అదృష్టం లేకపోవడం వల్లే అవకాశాలు చేజారిపోవడం ఒక నటిగా తనను కృంగదీస్తోందని వాపోయారు. తాను నటిస్తున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రంపై వస్తున్న సందేహాలు కూడా తనను కలవరపెడుతున్నాయని అన్నారు.ఈ చిత్రంలో తాను 'ధీమా' అనే వినూత్న పాత్రలో కనిపిస్తానని, సోషల్ మీడియాకు బానిసై, ఫోన్ లేకపోతే ఉండలేని 'నోమోఫోబియా'తో బాధపడే యువతి పాత్రలో నటించడం కొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. 2040 నేపథ్యంలో కథ సాగినా, ప్రస్తుత తరానికి సులభంగా కనెక్ట్ అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కెరీర్‌లో ఎదురవుతున్న ఇబ్బందుల నడుమ సీనియర్ నటి నయనతార తనకు అండగా నిలిచిన విషయాన్ని కృతి గుర్తుచేసుకున్నారు. ఒక సమస్య ఎదురైనప్పుడు నయనతార స్వయంగా ఫోన్ చేసి సలహాలు ఇచ్చారని, ఆమె గైడెన్స్ ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే నెగటివ్ ట్రోల్స్‌ను పట్టించుకోనని, విమర్శకులు తమ ఆలోచనా ధోరణి మార్చుకుని సానుకూలంగా ఉండాలని సూచించారు. ఇక, తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తనకు పాతకాలపు ప్రేమంటే ఇష్టమని చెప్పారు. ప్రస్తుతం తన పూర్తి ఏకాగ్రత నటనపైనే ఉందని, మరో ఐదు నుంచి పది సంవత్సరాల తర్వాతే డేటింగ్, పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఒక సినిమాతో పాటు తమిళం, హిందీ భాషల్లోనూ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు కృతి శెట్టి వెల్లడించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com